నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

మంగళవారం | 26 మార్చి 2024 | పేజీలు 10




ఉంతకల్లు రిజర్వాయరు ఊసెత్తని జగన్

నేటితో ముగిసిన

## 50 వారాల సెల్ఫీ ఛాలెంజ్

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** దశాబ్దాల కాలంగా తుంగభద్ర ఆయకట్టు ఎగువ కాలువ ఆయకట్టుకు సక్రమంగా నీరందక రైతులు పడుతున్న ఇబ్బందులను తీర్చడానికి ఉంతకల్లు రిజర్వాయరును ప్రతిపాదించామని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50 వారాల సెల్ఫీ ఛాలెంజిలో భాగంగా ప్రతిపాదిత ఉంతకల్లు రిజర్వాయరుపై సోమవారం ఆయన చివరి సెల్ఫీ వీడియోను విడుదల చేశారు.

మిగతా 03



## శేష వాహనంపై ఖాద్రీశుడు

స్వామివారిని దర్శించుకుని పునీతులైన భక్తులు



**కదిరి, మేజర్ న్యూస్ :** రాత్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి మహా విష్ణు తల్పమైన ఆదిశేషుడిని వాహనంగా చేసుకొని తిరుమల వీధులలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వ హించిన అనంతరం శేష వాహనంపై ఆశ నులైన శ్రీవారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మహావిష్ణువుకు త ల్పంగా ఉండే ఆదిశేషుడు విష్ణు స్వరూపడైన శ్రీ కదిరి లక్ష్మీనరసింహస్వామి వారికి వాహనంగా ఉప యోగపడ్డారు. యాగశాలలో నిత్య కైంక ర్యాలు పూర్తిచేసిన అనంతరం మంట పో త్సవానికి శ్రీవారిని ఆచార్య రిత్వికులు తీసుకొచ్చారు. శ్రీవారు అలంకరణ భక్తులకు కనిపించి చేసింది. శేష వాహన ఉత్సవ కార్యక్రమానికి దివంగత యాదాళం శంకర్ నారాయణ శెట్టి కుమారులు యాదాళం శ్రీనివాసులు, యాదవ్ బాలాజీ ఉభయదా రులుగా వ్యవహరించారు. స్వామివా రిని శేష వాహనంపై దర్శించుకునేందుకు కర్ణాటక రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున భక్తుల తల్లి రావడం తో పాటు, పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా

మిగతా 04



## 1న సీఎం కదిరి పర్యటన

**కదిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏప్రిల్1న కదిరికి రానున్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేట ర్ తలశిల రఘురాం సోమవారం కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ లతో కలిసి పర్యటనతో పాటు వేదిక పరిశీలన చేశారు. సీఎం జగన్ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో కదిరికి విచ్చేయు సంద ర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ఆయనకు ఘన స్వాగతం పలకడానికి భారీ ఏర్పాట్లను చేయా లని వారికి సూచించారు. అదేవిధంగా ఈ పర్యటన ద్వారా రానున్న ఎన్నికలలో అనుసరించాల్సిన విధివిధానాలను సైతం ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ కు వివరించినట్లు తెలు స్తోంది. ఏర్పాట్ల పరిశీలనలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, మున్సి పల్ వైస్ చైర్మన్ అజ్జు కుంట రాజశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు పరికి సాధిక్ భాష,



## హోలీ వేడుకల్లో పాల్గొన్న అమిలినేని

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా శెట్టూరు మండలం మాకోడికి తాండా గ్రామస్థుల ఆహ్వానం మేరకు హోలీ ఉత్సవాల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోలీ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెబ్ పోలీసుల మెరుపు దాడులు

రిటైర్డ్ బిఎస్ఎఫ్ జవాను ఇంట్లో భారీగా డిఫెన్స్ లిక్కర్ పట్టివేత

- **అక్రమంగా మద్యం నిల్వ ఉంచుకున్న రిటైర్డ్ బిఎస్ఎఫ్ జవాను అరెస్టు... 303 డిఫెన్స్ లిక్కర్ బాటిళ్లు (750 మీ.లీ) స్వాధీనం (వీటి విలువ రూ. 5.50 లక్షలు)**
- **బెంగుళూరులోని ఆర్మీ క్యాంటీన్ లో తను, తన సహచర రిటైర్డ్ జవాన్ల ద్వారా కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు వెల్లడి**
- **మీడియాకు వివరాలు వెల్లడించిన సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాలతో అనంతపురం సెబ్పోలీసులు సోమవారం మెరుపు దాడులు నిర్వహించారు. సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ పర్యవేక్షణలో స్థానిక శిల్పా లేపాక్షి నగర్ లో జరిగిన ఈ దాడుల్లో రిటైర్డ్ బిఎస్ఎఫ్ జవాను హనుమంతురెడ్డి ఇంట్లో భారీగా డిఫెన్స్ లిక్కర్ పట్టుకున్నారు. అక్రమంగా మద్యం నిల్వ ఉంచుకున్న హనుమంతురెడ్డిని అరెస్టు చేసి 303 డిఫెన్స్ లిక్కర్ బాటిళ్లు (750మీ.లీ) స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 5.50 లక్షలు ఉంటుంది. నార్పల మండలం తుంపెర గ్రామానికి చెందిన ఇతను జవానుగా రిటైర్డ్ అయ్యాక నార్పలలో బట్టల దుకాణం నిర్వహిస్తున్నాడు. భార్యాపిల్లలతో కలసి శిల్పా లేపాక్షి నగర్ లో నివాసం ఉంటున్నాడు. బెంగుళూరులోని ఆర్మీ క్యాంటీన్ లో తను, తన సహచర రిటైర్డ్ జవాన్ల ద్వారా కొనుగోలు చేసి వాటిని

మిగతా 2లో



## కమనీయం కళ్యాణం

### లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవం

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం శ్రీ లక్ష్మీ శివ చెన్నకేశవ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రచారాలను స్వామివారి కళ్యాణం జరిగింది. ఉదయం నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం 10 గంటలకు స్వామివారి కళ్యాణం అనంతరం రథోత్సవం నిర్వహించారు. తొలుత రథం ముందర హోమ కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవ మూర్తులు రతంపై ఉంచి చెన్నకేశవ స్వామి గోవిందా గోవిందా అంటూ మడుగు రథం స్థానిక బ్యాంకు వద్ద

మిగతా 2లో

హిజ్రాల ముసుగులో బలవంతపు వసూళ్లు,
**దౌర్జన్యాలకు పాల్పడితే సహించం : డీఎస్పీ**

04

రైతులతో ధాన్యం లంచంగా తీసుకున్నారన్న ఆరోపణలు ఉన్న
**అధికారులపై చర్యలు తీసుకోవాలి : గాని ప్రతాప్‌రెడ్డి**

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్ (సాయంత్రం) 6.33 (మంగళవారం)

సహరీ (ఉదయం) 5.02 (బుధవారం)

## యువ నాయకుడు ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరిక



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని తెలుగు యువత ఉపాధ్యక్షుడు తాంద్ర విక్రమ్ ఆధ్వర్యంలో పలువురు సోమవారం తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి, జక్క లక్ష్మయ్య, ముదిరాజు, నరేంద్ర తోపాటు పలువురు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున జేసీ ప్రభాకర్ రెడ్డికి టిడిపి కార్యకర్తలు స్వాగతం పలికారు, గానా బజానా టపాసులు పేల్చుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నంబర్ వన్ కాంట్రాక్టర్ గోపాల్ రెడ్డి, రుద్రమ నాయుడు, బొట్టు శేఖర్, ముదిరాజు, ఏపీ ఫైబర్ నెట్వర్క్ ఇన్చార్జ్ అరవకొండ, చందు, పెయింటర్ విజయ్, నారాయణస్వామి, తిరంపురం నీలకంఠ, గండికోట లక్ష్మణ్, వెలిగిండ్ల ఆదినారాయణ, పత్తికొండ బాలు, తెలుగుదేశం పట్టణ ఉపాధ్యక్షుడు పోలా రామాంజనేయులు తోపాటు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివిధ కేసుల్లో పట్టుబడ్డ కర్ణాటక మద్యం ధ్వంసం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 18కేసుల్లో పట్టుబడ్డ 34వేల విలువ గల కర్ణాటక అక్రమ మద్యం నీ కనేకల్ సీఐ మురళీ కిషోర్ ఆధ్వర్యంలో సోమవారం చెరువు కట్టపై పరచి మద్యాన్ని ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపర్డెంట్ శ్రీరామ్, ఎస్సై ప్రసాద్, హుస్సేన్ సాబ్, ఫక్రుద్దీన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థిని కలిసిన కనేకల్ మండల కురుబ సంఘం నాయకులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం ఎంపీ అభ్యర్థి నీ కనేకల్ మండలం ఆదిగానపల్లి గ్రామానికి చెందిన మణికంఠ, గంగన్న, శంకర్ యోగి, వండరప్ప మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా కురుబ సంఘం ఆదిగానపల్లి నాయకులు మణికంఠ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణకు ఎంపీ టికెట్ కేటాయించడంతో జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదములు తెలియజేశారు. బీసీలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్దపీఠ వేసింది అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అంటేనే బీసీల పార్టీ అని మరోసారి రుజువైందన్నారు. అనంతపురం జిల్లా ఎంపీ అభ్యర్థిగా కురువ సామాజిక వర్గానికి చెందిన మాల గుండ్ల శంకర్ నారాయణ కేటాయించడంతో రాయదుర్గానికి విచ్చేసిన సందర్భంగా మండల నాయకులు కలిసి సన్మానించారు.

## విద్యార్థులకు నేచర్ ఎంతో అవసరం

### - గాయకుడు లెనిన్ పిలుపు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** నేటి కంప్యూటర్ సమాజంలో విద్యార్థులకు నేచర్ వాక్ ఎంతో అవసరమని ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రకృతి ప్రేమికుడు, గాయకుడు లెనిన్ బాబు పిలుపునిచ్చారు. కుందుర్పి మండల వ్యాప్తంగా ఎస్.కె (సమాజక్రాంతి) చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా మండల వ్యాప్తంగా 21 గ్రామాల్లో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యార్థి స్థాయి నుండి నైతిక విలువలు, మహిళలను, పెద్దలను గౌరవించే పద్ధతులు నేర్పించేందుకు విలువల బడులను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ప్రతి ఆదివారం విలువల బడుల విద్యార్థులతో ఉదయాన్నే నేచర్ వ్యాక్ (ప్రకృతినడక) పేరుతో విద్యార్థులను ఆహ్లాదకరమైన వాతావరణంలో తీసుకెళ్లి గ్రంథాలయ పుస్తకాలను చదివించడం, కాలుష్యం లేని ప్రకృతి ఆస్వాదించే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా లెనిన్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ నేచర్ వాక్ ఎంతో అవసరమని విలువల బడుల్లో వీటిని కొనసాగిస్తామన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమా..?

### - మాజీ సర్పంచులు మండి పాటు



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రేకులకుంట గ్రామ శివారులో అనధికారికంగా ఏర్పాటు చేస్తున్న స్పిరిట్ ఫ్యాక్టరీ పై మాజీ సర్పంచులు సాకే నారాయణస్వామి, ఆదిశేషు మండిపడ్డారు. సోమవారం ఫ్యాక్టరీ ముఖద్వారం ముందు గ్రామస్తులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే సహించేది లేదంటూ ఫ్యాక్టరీ యాజమాన్యం పై అసహనం వ్యక్తం చేశారు . పచ్చని పల్లెల్లో పంటలు పండించుకునే రైతుల పట్ల యాజమాన్యం కక్ష ధోరణిగా వ్యవహరిస్తుందంటూ వారు అన్నారు. స్పిరిట్ ఫ్యాక్టరీ వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోవడమే కాకుండా కలుషితం కూడా అయ్యి, ఫ్యాక్టరీ నుండి వెలుబడే బూడిద రేణువులు పంటలపై పై పడి నాశనం చేస్తాయన్నారు. పంచాయతీ తీర్మానం లేకుండానే ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ఎలా మొదలు పెడతారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నుండి పల్లె వాసులతో కలిసి చుట్టుపక్కల గ్రామాల వాళ్లతో కూడా కలిపి ధర్నా చేస్తామన్నారు. దయలకుంటపల్లి కొండాపురం ఓబులాపురం రెడ్డిపల్లి అమ్మవారిపేట రేకలకుంట గ్రామాలకు చెందిన రైతులందరూ ధర్నాలో పాల్గొని, మీ నిర్మాణాన్ని జరగకుండా చూడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి, తెలుగుదేశం, పార్టీలకు చెందిన నాయకులతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



## సైకిల్ గుర్తుకు ఓటేద్దాం శ్రావణిశ్రీని గెలిపిద్దాం

**శింగనమల మేజర్ న్యూస్ :** సైకిల్ గుర్తుకు ఓటేద్దాం శ్రావణి శ్రీ ని గెలిపిద్దాం అంటూ సింగనమల మండలం సలకం చెరువు బందర్లపల్లి గ్రామాలలో తెలుగుదేశం పార్టీ మండలనాయకులు ఆధ్వర్యంలో సోమవారం ప్రచారం నిర్వహించారు. సలకంచెరువు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ మహాశక్తి పథకం కింద చదువుకున్న ప్రతి విద్యార్థికి రూ.15,000 ఇవ్వనున్నట్లు తెలిపారు. 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు 1500 దీపం పథకంకింద ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ,మహిళలకు ఉచిత బస్సు పథకం రైతులకు ప్రతి ఏటా రూ. 20,000 ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. యువకులం పేరిట 20 లక్షల మంది యువతకు ఉద్యోగాలు ప్రతి నిరుద్యోగికి 3000 రూపాయలు ప్రతి ఇంటికి ఉచిత మంచి నీటి సౌకర్యం బీసీలకు రక్షణ చట్టం గల సంక్షేమ పథకాలు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఇంటికి చేరుతాయని సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన,బిజెపి,మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి తెదేపా ఆర్థిక చేయూత

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మూడవ వార్డులో నివాసముంటున్న లారీ డ్రైవర్ అబ్దుల్లా అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబానికి తెదేపా సీనియర్ నాయకులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆర్థికంగా ఆదుకున్నారు. సోమవారం పార్టీ మైనార్టీ నాయకులు బాధిత మృతుని నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. తెదేపా నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు వారికి నగదును అందజేశారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఎదురైన పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఆర్థికంగా ఆదుకున్నందుకు ఉరవకొండ తెదేపా కూటమి అభ్యర్థి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులు కు కృతజ్ఞతలు తెలిపారు. వారికి తమ కుటుంబం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వివాహిత ఆతహత్య

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని రాణి నగర్ కు చెందిన వివాహిత మేఘన (27) ఉరేసుకొని సోమవారం సాయంత్రం మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. భార్య భర్తల గొడవ నేపథ్యంలో తీవ్ర మనస్థాపానికి చెందిన వివాహిత ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు హుటా హుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## 70 టెట్రా పాకెట్లు స్వాధీనం

### - ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని 70 టెట్రా పాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమలాపురం చెక్ పోస్ట్ సమీపంలో నాగలాపురం గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తి ని పట్టుకుని అతని వద్ద నుండి 70 టెట్రా ప్యాకేట్స్ (90ఎంఎల్) ను స్వాదీనం చేసుకుని అతని పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## సెట్ పోలీసుల మెరుపు దాడులు

మొదటి పేజీ తరువాయి

అనంతపురము లో అధిక ధరలకు విక్రయిస్తున్నాడు. ఒక్కో బాటిల్ పైన సుమారు రూ.250 దాకా అధికంగా విక్రయిస్తున్నాడు. ఈక్రమంలో జిల్లా ఎస్పీ గారికి పక్కాగా సమాచారం అందింది. సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ పర్యవేక్షణలో అనంతపురం సెట్ స్టేషన్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ . యల్లయ్య, హెడ్ కానిస్టేబుళ్లు వెంకట నారాయణ, సతీష్ మరియు కానిస్టేబుళ్లు నారాయణస్వామి, నరసింహారెడ్డి, తదితరులు బృందంగా వెళ్లి శిల్పా లేపాక్షి నగర్లోని హనుమంతురెడ్డి ఇంట్లో దాడులు నిర్వహించి 303 బాటిళ్ల డిఫెన్స్ లిక్కర్ ను మద్యవర్తుల సమక్షములో స్వాధీనం చేసుకున్నారు.

## కమనీయం కళ్యాణం

మొదటి పేజీ తరువాయి

వరకు లాగారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటల నుంచి



పురవీధుల గుండా స్వామివారి రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. రథచక్రాల కింద గుమ్మడికాయలు ఉంచుతూ టెంకాయలు కొడుతూ స్వామివారి గోవింద నామస్మరణం చేశారు. ఇందుకు భక్తులు భారీ ఎత్తున ఈ రథోత్సవంలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ నాగార్జున రెడ్డి, తాడపత్రి డిఎస్పి పెద్దవడుగూరు పెద్దపప్పూరు ఎస్సైలు సిఆర్పి పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. రథోత్సవం ప్రశాంతంగా సాగింది.

# చేనేత కుటుంబం సామూహిక మరణాలకు కారుకులెవరో.. సమగ్ర విచారణ చేపట్టాలి

### బాధిత కుటుంబానికి తెదేపా అండగా నిలవడం హర్షణీయం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : వైయస్సార్ జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం చేనేత కార్మికుడు సుబ్బారావు కుటుంబం సామూహికంగా ఆత్మహత్య చేసుకోవడానికి వైకాపా నాయకుల భూ కబ్జా కారణమని, సామూహిక మరణాలకు కారకులెవరో సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని తెదేపా చేనేత విభాగం నాయకులు వెల్పుల శ్రీనివాసులు, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, పెద్దకోట్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. తెదేపా చేనేత విభాగం ఆధ్వర్యంలో సోమవారం పార్టీ నాయకులు మృతుల కుటుంబాలకు నివాళులర్పించారు. వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి, భగవంతుడు వారి ఆత్మలకు శాంతిని చేకూర్చాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ రికార్డులు మార్చారన్న ఆవేదనతో చేనేత కార్మికుడు సుబ్బారావు కుటుంబం సామూహికంగా ఆత్మహత్యలకు పాల్పడి తనువు చాలించడం బాధాకరమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైకాపా నాయకులు చేస్తున్న భూదందాలకు పేదలు బలైపోతున్నారని మండిపడ్డారు. చేనేత మగ్గం నడవక సుబ్బారావు కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో ఆ కుటుంబానికి వారసత్వంగా వచ్చిన భూమిపై హక్కులు లేకుండా వైకాపా నాయకుల ప్రోత్బలంతో అధికారులు కుట్రకు తెర తీశారని విమర్శించారు. బాధితుల ఆస్తి వైకాపా నాయకుల పేరు మీద ఎలా మారింది, సామూహిక మరణాలకు కారుకులెవరో సమగ్ర విచారణ చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. కుటుంబంలో మిగిలిన సుబ్బారావు పెద్ద కుమార్తె నిత్య లక్ష్మీ ప్రసన్న స్థిరపడటానికి తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు బాధ్యత తీసుకుంటామని భరోసా కల్పించడం పట్ల పార్టీ చేనేత విభాగం నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబం బాగోగులు చూసుకుంటామని ఆమెలో ధైర్యం కల్పించినందుకు చంద్రబాబుకు ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా చేనేత విభాగం నాయకుడు పల్లా నరసింహులు, నిమ్మల ప్రసాద్, చంగల నాగరాజు, చిట్టా రఘు, చంగల అమరేష్, వీరేష్, ఎస్. ప్రభాకర్, ముక్కర బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి ఆరట్టు ఉత్సవం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని శ్రీ పెన్నహోబిలం లక్ష్మీనరసింహ స్వామి ఆలయ సమీపంలో ఉన్న పెన్నా నది వద్ద సోమవారం రంగాచారి గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి జయంతి వేడుకలను వందలాదిమంది శిష్య బృందం నడుమ జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం అయ్యప్ప స్వామి విగ్రహానికి పెన్నా నదిలో పంచామృతాభిషేకాలు, వివిధ పూలమాలలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం రంగాచారి గురుస్వామి శిష్య బృందం ఆధ్వర్యంలో అలంకరణతో పాటు భజన కార్యక్రమాలు భక్తాదులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం రంగాచారి గురుస్వామి మాట్లాడుతూ నేడు ప్రపంచవ్యాప్తంగా అయ్యప్ప స్వామి యొక్క మహిమలు అమోఘమని, స్వామిని నమ్మినవారికి అంతా శుభమే కలుగుతుందని వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ మానవసేవను అలవర్చుకోవాలని, దైవాశీస్సులు లేనిదే మానవుని యొక్క పనులు ఏమాత్రం కూడా విజయవంతం కావని తెలిపారు. అయ్యప్ప దీక్షలు నిష్టతో చేయాలని, అప్పుడే కుటుంబం యొక్క సమస్యలు కూడా అన్ని పరిష్కరించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది అయ్యప్ప భక్తులు, పాల్గొన్నారు.

# విద్యుదాఘాతానికి గడ్డివాములు దగ్ధం...

## రైతుకు రూ.50వేల నష్టం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో విద్యుత్ తీగల నుంచి నిప్పురవ్వలు పడి గడ్డివాములు పూర్తిగా కాలి బూడిద అయిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. బాధిత రైతు గోపి తెలిపిన వివరాల మేరకు రెండు రోజుల క్రితం పాడి పశువుల కోసం తన సొంత వాము దొడ్డిలో రూ.లక్ష విలువచేసే పశుగ్రాసాన్ని నిల్వ ఉంచినట్లు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం విద్యుత్ తీగల నుంచి వెలువడిన నిప్పు రవ్వలు గడ్డివాము పై పడటంతో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు. గమనించిన స్థానికులు నీళ్లతో ఆర్పే ప్రయత్నం చేసేలోపు పశుగ్రాసం మొత్తం కాలిపోయింది. అంతలో అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.సుమారు రెండు ట్రాక్టర్ల వేరుశనగ పొట్టు, ఒక ట్రాక్టర్ వరిగడ్డి కాలిపోయిందని, రూ.50వేల నష్టం జరిగినట్లు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. పశువులు ఆకలితో అలమటిస్తున్నాయని, తిరిగి పశుగ్రాసం కొనడానికి తన వద్ద ఆర్థిక స్తోమత లేదని ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

# ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన వ్యవస్థ ఏర్పాటు జరగాలి

### ఎన్‌టిఏ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : విజయవాడలో కె. ఆర్ సూర్యనారాయణ అధ్యక్షతన ఆవిష్కరింపబడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ ,ఉపాధ్యాయ కార్మిక, పెన్షనర్ల సంఘాల ఐక్యవేదిక లో ఎన్ టి ఏ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఫోర్టో చైర్మన్ కరణం హరికృష్ణ గో చైర్మన్ గా ఎన్నిక కాబడ్డారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక కో చైర్మన్ కర్ణం హరికృష్ణ మాట్లాడుతూ.. సాధారణ, సగటు ఉపాధ్యాయ, ఉద్యోగి గొంతుకగా ఐక్యవేదిక పనిచేస్తుందని వివరించారు. ప్రతి సమస్యపై మూలాన్వేషణ, శాస్త్రీయ శోధన, పరిష్కార సాధన దిశగా ఐక్యవేదిక పయనిస్తుందని చెప్పారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన వ్యవస్థ ఏర్పాటు జరగాలన్నారు. ఓ పిఎస్ పునరుద్ధరణే అంతిమ లక్ష్యంగా పనిచేస్తుందని వివరించారు. 12వ పిఆర్సీ తత్వర అమలు జరగాలని సకాలంలో కరువు బత్యాల చెల్లింపులు జరగాలని కోరారు. పెండింగ్ లో ఉన్న పి ఆర్ సి, డి ఎ, ఎస్ఎల్ఎస్, ఏపీజీఎల్ఐ బకాయిలు వెంటనే చెల్లింపులు జరగాలన్నారు. ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీసు కు శాశ్వత పరిష్కారం రూపొందించి మెరుగైన విద్యా వ్యవస్థకు తోడ్పడాలని కోరారు. ఒకటవ తేదీనే జీతాలు పెన్షన్ల చెల్లింపు చట్టబద్ధం చేయాలని చెప్పారు. గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులకు సర్వీస్ రూల్స్ రూపొందించాలన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగుల విలీన సమస్యల పరిష్కారం వెంటనే చేయాలన్నారు. మెరుగైన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు జరగాలని తెలిపారు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఇండ్ల స్థలాల కేటా యింపు జరగాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పెన్షనర్లకు ఎడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ అమలు జరగాలన్నారు.

### ఐక్యవేదిక కో చైర్మన్ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎన్ టి ఏ

ఐక్యవేదిక రాష్ట్ర కో చైర్మన్ గా కరణం హరికృష్ణ ఎన్నిక కావడం పట్ల ఎన్ టి ఏ (నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్) అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు పీవీ. శ్రీనివాసులు నాయకులు రాంభూపాల్ రెడ్డి, వెంకటేష్ బాబు, బాలసుబ్రమణ్యం, రవిశంకర్, తిమ్మరాజు, వెంకటరమణ, రాఘవేంద్ర,ఆదిశేషయ్య, శేషాచార్యులు, సత్యనారాయణ, ఎస్ .వేణుగోపాల్, మహబూబ్ ఖాన్, వెంకటేశ్వర ప్రసాద్, ఖాజావలి, వహీద్, మురళీధరమూర్తి, నాగరాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. నీతి, నిబద్ధత, సమస్యలపై నిరంతర పోరాటం, కృషి ఈ స్థాయికి కారణం అని తెలిపారు. నిరంతర శ్రామికుడు, సాధనా శోధకుడు, విశ్రమించని పోరాట యోధుడు కరణం హరికృష్ణ అభివర్ణించారు. ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాల విశ్వాసాన్ని చూరగొన్న నాయకుడుగా పేర్కొన్నారు.

# రాయదుర్గంలో పసుపు జెండా ఎగురవేయాలి

### టిడిపిలోకి చేరిన 50కుటుంబాలు



గుమ్మగట్ట, మేజర్ న్యూస్ : గుమ్మగట్ట మండలంలో గత తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి జరిగిన విధంగా మరోసారి అలాంటి అభివృద్ధి జరగాలంటే గుమ్మగట్ట పసుపు జెండా ఎగరవేయాలని మాజీ మంత్రి, టిడిపి పోలిట్యూరో సభ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సోమవారం గుమ్మగట్ట మండల పరిధిలోని గుమ్మగట్ట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామంలో ప్రజలు, నాయకులు కాలవ శ్రీనివాసులుకు పూలవర్షం కురిపించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటా తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి ఆనందం, అభిమానం చూస్తుంటే ఈ ఎన్నికల్లో 50వేల మెజార్టీతో గెలుస్తానన్న నమ్మకం కలుగుతోందన్నారు. ఈ గెలుపు ఎలా ఉండాలంటే భవిష్యత్తు ఎన్నికల్లో మనకు ఎవరైనా పోటీ పడాలంటే గజగజ వణికే పరిస్థితి రావాలన్నారు. రాయదుర్గం అంటేనే తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని, ఇక్కడ ఎవరూ నిలబడిన తెలుగుదేశంపార్టీ గెలుపును ఎవరూ ఆపలేరన్న ఒక భావన ఇప్పటికే రాష్ట్రమంతా వినిపిస్తోందన్నారు. రాయదుర్గం నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఆదరిస్తున్నారని, ఆశీర్వదిస్తు న్నారని మన జాతీయ నాయకుడు నారా లోకేష్బాబు అన్నారన్నారు. గతంలో రాయదుర్గంలో అనేక మంది ఎమ్మెల్యేలుగా గెలిచినా ఎవరూ చేయలేని అభివృద్ధి 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ వేల కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రాయదుర్గం నియోజకవర్గంకు రూ.4500కోట్ల తీసుకువచ్చి రాయదుర్గం రూపు రేఖలను మార్చామన్నారు. లక్ష ఎకరాలకు సాగునీరు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, మధ్యలో ఐదు టిఎంసీలతో డ్యాంకు ప్రతిపాదన చేశామన్నారు. ఈ డ్యాం వస్తే రాయదుర్గం నియోజకవర్గం సస్యశ్యామలమౌ తుందన్నారు. రైతులు బాగుపడాలన్న, రైతులు బాగా పంటలు పండించాలన్న నీరు అవసరమని, ఆ నీరు తీసుకువస్తే రైతులు పొలాల్లో బంగారం పండి స్తారని కావున లక్ష ఎకరాలకు సాగునీరు అందించే కార్యక్రమానికి ప్రాథమిక రూపొందించామన్నారు. జీడిపల్లి- భైరవాణి తిప్ప ప్రాజెక్టు కు కాలువను కూడా తవ్వామన్నారు. కానీ దురదృష్టం కొద్ది అధికారం కోల్పోయామని, వైసీపీ ప్రభుత్వం ఏర్పడిందని కానీ ప్రతిపాదన సంబంధించిన పేపర్లను కూడా తిరిగివేసిన పాపాన పోలేదన్నారు. వైసీపీ అవినీతి, అసమర్థ ప్రభు త్వం రైతు ద్రోహి ప్రభుత్వం ఏమీ చేయలేని స్థితిలో ఉండిపోయిం దన్నారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే బీసీ, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరుగుతుందని, అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింద న్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం వీటన్నింటిని సంక్షేమ పథ కాలను ఆపివేశా రన్నారు. జగన్మోహన్రెడ్డి అమ్మ ఒడి ద్వారా కుటుంబంలో ఉన్న ఒక్కరికి రూ.15వేలు ఇస్తున్నాడని, కానీ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి రూ.15వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, 18 సంవత్సరాలు నిండిని ప్రతి మహిళలకు నెలకు రూ.1500వేలు, బీసీలకు రూ.4వేలు ఫెన్షన్, రైతులకు సంవత్సరానికి రూ.20వేలు అందిస్తారన్నారు. ఇలాంటి పథకాలు అమలు కావాలన్న చంద్రబాబు ముఖ్యమంత్రి కాక తప్పదన్నారు. రాష్ట్రం బాగు పడాలంటే, అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. కార్యక్రమంలో మండల మండల కన్వీనర్ గిరి మల్లప్ప,రాయదుర్గం క్లస్టర్ సన్నన్న గుమ్మగట్ట సర్పంచ్, వీరాపురం సర్పంచ్ నాగరాజ్, నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేటితో ముగిసిన 50 వారాల సెల్ఫీ ఛాలెంజ్

మొదటి పేజీ తరువాయి

ఆయకట్టు రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో హెచ్చెల్సీకి 108వ కిలో మీటరు వద్ద సుమారు 18కిలోమీటర్లు కాలువ తవ్వి, నేమకల్లు, ఉంతకల్లు మధ్యలో ఐదు టీఎంసీల సామర్థ్యంతో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించాలని టిడిపి హయాంలో తాను ప్రతి ప్రతిపాదనలను సిద్ధం చేయించామని తెలిపారు. సదరు రిజర్వాయర్ వల్ల జిల్లాలో ఎక్కడ లేనట్లు తాగు నీటి అవసరం ఏర్పడినా ఇక్కడి నుండే నీటిని సరఫరా చేసే అవకాశం ఉందన్నారు. రిజర్వాయర్ నిర్మాణానికి 2016 ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం రూ.1180 కోట్లు ఖర్చు అవుతుందని టీడీపీ హయాంలో అంచనా వేశామన్నారు. చంద్రబాబు దూర దృష్టితో రిజర్వాయర్ నిర్మాణానికి సమగ్ర నివేదిక తయారీ కోసం రూ.4.50 కోట్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. విజయవంతంగా నివేదికను కూడా తయారుచేయించామని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో ఉంతకల్లు రిజర్వాయరుపై కనీస శ్రద్ధ కనపరచక పోవడం అత్యంత బాధ్యతారాహిత్యమన్నారు. 2020 జులైలో జగన్ రాయదుర్గం పర్యటనలో ఉంతకల్లు రిజర్వాయర్ పూర్తి చేస్తానని మాయ మాటలతో రైతులను మోసం చేశాడన్నారు. నేమకల్లు ఆంజనేయ స్వామి రిజర్వాయర్ (ఎన్ఎబిఆర్) పేరుతో రూపొందించిన ప్రతిపాదనలను ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఐదేళ్ల జగన్ పాలనలో సాంకేతిక, పాలన పరమైన అనుమతులు ఇచ్చి టెండర్లను పిలవచ్చని కాలవ సూచించారు. ఈ రిజర్వాయర్ నిర్మాణం వల్ల డీ. హీరేహాల్, కనేకల్లు, బొమ్మనహాల్ రైతులు హెచ్చెల్సీ ద్వారా రెండు పంటలు పండిచ్చుకోవచ్చని కాలవ తెలిపారు. వచ్చే చంద్రబాబు ప్రభుత్వంలో ప్రజలందరి ఆశీస్సులతో ఉంతకల్లు రిజర్వాయరును పూర్తి చేస్తానని కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు.

### హిజ్రాల ముసుగులో బలవంతపు వసూళ్లు,

# దౌర్జన్యాలకు పాల్పడితే సహించం




- అసాంఘిక కార్యకలాపాలకు, గొడవలకు దిగితే ఉపేక్షించం.. చర్యలు తప్పవు
- ఒన్ టౌన్ సి.ఐ రెడ్డెప్పతో కలసి మీడియాకు వివరాలు వెల్లడించిన అనంతపురం డీఎస్పీ జి.వీర రాఘవరెడ్డి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** హిజ్రాల ముసుగులో దౌర్జన్యాలు, బలవంతపు వసూళ్లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని అనంతపురం డీఎస్పీ జి.వీర రాఘవరెడ్డి స్పష్టం చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు, గొడవలకు దిగితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని పేర్కొన్నారు. అనంతపురంలో ఉంటున్న హిజ్రాలు ఆసిఫ్ గ్రూప్ మరియు బద్రి గ్రూప్ లు విడిపోయి వారి మధ్య గ్రూపు తగాదాలు నెలకొన్నాయన్నారు. ఆకారణంగా గత కొన్నాళ్ల నుండీ ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుంటూ, కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారు. పోలీసు వారు మాకు న్యాయము చేయలేదంటూ పోలీసు స్టేషన్ ల చుట్టూ, అధికారుల ఆఫీసుల చుట్టూ తిరుగుతూ, అసభ్యంగా ప్రవర్తిస్తూ, శాంతి భద్రతలకు, పోలీసుల సాధారణ విధులకు ఆటంకము కలిగిస్తున్నారన్నారు. స్థానిక ఆర్టీసీ బస్ స్టాండ్, క్రాంతి హాస్పిటల్, తారకరామా కొట్టాలు ప్రాంతాలలో అసభ్యంగా వ్యవహరిస్తూ అక్రమంగా డబ్బు వసూళ్ళకు పాల్పడుతున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చిందన్నారు. సదరు కార్యకలాపాలు నిర్వహించు కునేందుకు ఒకో గ్రూప్ నకు ఒక్కొక్కరోజు అనుమతి ఇవ్వాలని పోలీసులను కోరడం విడ్డూరంగా ఉందన్నారు. పోలీసులు ఎప్పుడూ చట్ట పరంగా వ్యవహరిస్తారే తప్ప ఇలా హిజ్రాల చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సపోర్టు చేయదన్నారు. అంతేకాకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

### నగరంలోని జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదుట

## హిజ్రాల నిరసన

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదుట సోమవారం మధ్యాహ్నం ట్రాన్స్ జెండర్లు నిరసనను వ్యక్తం చేశారు. బట్టలు విప్పి వినూత్న నరసనను వ్యక్తం చేశారు. పోలీసులు తమకు న్యాయం చేయడం లేదంటూ గతంలో కేసు పెట్టిన కేవలం కాలయాపన చేయడంతో ఆసిఫ్ అనే నకిలీ హిజ్రా తమను వేధిస్తున్నాడంటూ హిజ్రాలు నిరసనకు దిగారు. ఆసిఫ్ అనే నకిలీ హిజ్రా 5 మంది ట్రాన్స్ జెండర్ లను తన వెంట పెట్టుకుని నగరంలో వసూళ్లకు పాల్పడడమే కాకుండా ట్రాన్స్ జెండర్ లపై దాడులకు పాల్పడుతున్నట్లు వారు పెద్ద ఎత్తున ఆరోపించారు. గతంలో ఈ అంశానికి సంబంధించి వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసిన వారు రిమాండు తరలించలేదని వారు వాపోయారు. దీంతో ఆసిఫ్ అనే నకిలీ హిజ్రా తమపై దాడులు చేయడం బలవంతంగా వసూలు చేయడం చేస్తున్నాడని దీంతో తాము పూట గడబడడమే కష్టంగా మారిందంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు తమకు న్యాయం చేయడం లేదంటూ నిరసన చేపట్టారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ అంశానికి సంబంధించి డిఎస్పి వీర రాఘవరెడ్డి హిజ్రాలలో రెండు వర్గాలు విడిపోయి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారని తెలిపారు. ఇరు వర్గాలపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.





## స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పెద్దారెడ్డి

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం స్వామివారి కళ్యాణం అనంతరం తాడపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు కేతిరెడ్డి పెద్దారెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, కాసా చంద్రమోహన్, అవుకు రాజు, రామ్మోహన్, పండు శ్రీరాములతోపాటు మండల అధికారులు పాల్గొన్నారు.



### తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే

## అభివృద్ధికి ఓటు వేసినట్లే

### ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబం

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా అనంతపురం జిల్లా శెట్టూరు మండలం ఐదుకల్లు గ్రామంలో అమిలినేని సోదరి రాధా మాధవి, సోదరుడు ఎర్రిస్వామి కుటుంబ సభ్యులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృత పర్యటన చేపట్టి ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే అబవృద్ధికి ఓటు వేసినట్లేనని, చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తారని అందుకు ప్రతి ఒక్కరూ అమిలినేని సురేంద్ర బాబుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

### రైతులతో ధాన్యం లంచంగా తీసుకున్నారన్న ఆరోపణలు ఉన్న

# అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలి

### సూర్య కథనంపై స్పందించిన రైతు సంఘాలు

### రైతు సంరక్షణ వేదిక వ్యవస్థాపకులు గౌని ప్రతాపరెడ్డి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఆరుగాలం శ్రమించి కష్టపడి పండించిన ధాన్యాన్ని లంచంగా తీసుకుంటున్నారు అన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న హెచ్ ఎల్ సి అధికారుల పై ఉన్నత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని రాయదుర్గం నియోజకవర్గం రైతు రక్షణ వేదిక వ్యవస్థాపకులు గౌని ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని కనేకల్లు మండలంలో గల హెచ్.ఎల్.సి కార్యాలయంలో పనిచేసే అధికారులు లంచంగా 75 క్వింటాళ్లు దాన్యాన్ని తీసుకోవడం దారుణమని అన్నారు. సోమవారం ఆయన ప్రెస్ నోట్ విడుదల చేశారు. తుంగభద్ర నది నుంచి హెచ్ ఎల్ సి కాల్వ కింద ఆంధ్ర వాటాగా రావాల్సిన నీటిని కూడా సక్రమంగా తీసుకోలేని అధికారులు రైతుల నుంచి ధాన్యాన్ని లంచంగా స్వీకరించడం అమానుషమన్నారు. హెచ్ ఎల్ సి వాటా నీటిని సక్రమంగా తీసుకోకపోవడంతో చివరి ఆయకట్టు రైతులకు నీరందించలేని పరిస్థితి నెలకొంది. ఇలాంటి తరుణంలో కాస్తో కూస్తో నీటితో పంటలు పండించిన రైతుల వద్ద నుండి అధికారులు ధాన్యాన్ని లంచంగా తీసుకోవడం దారుణమైన చర్య. దీనిపై సాగునీటి పారుదల శాఖ ఉన్నత అధికారులు, హెచ్ ఎల్ సి ఉన్నతాధికారులు వెంటనే స్పందించి రైతుల నుంచి ధాన్యాన్ని తీసుకున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాయదుర్గం రైతు రక్షణ వేదిక తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.



### విద్యార్థులకు

## పాదరక్షలు వితరణ

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** అసలే ఎండాకాలం, విద్యార్థులు ఎండల్లో వెళ్లడానికి ఇబ్బందులు పడతారని గ్రహించిన విలువలబడి ఉపాధ్యాయుడు గిరిప్రసాద్ 32మంది విద్యార్థులకు తనసొంత డబ్బుతో పాదరక్షలు వితరణ చేయడం జరిగింది. కుందుర్పి మండలంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ మండల వ్యాప్తంగా విద్యార్థుల్లో విలువలను పెంపొందించేందుకు 21 గ్రామాల్లో విలువలు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. కేంచంపల్లి విలువలో ఉపాధ్యాయులు గా పనిచేస్తున్న గిరిప్రసాద్ 32 మంది విద్యార్థులకు తన సొంత డబ్బులు వేచ్చించి విద్యార్థులకు పాదరక్షలు అందించడంతో గ్రామప్రజలు, విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## శేష వాహనంపై ఖాద్రీశుడు

మొదటి పేజీ తరువాయి

అధిక సంఖ్యలో తరలివచ్చారు. కళ్ళు మిరమెట్ల గొలుపే దీప కాంతుల మధ్య శేష వాహనంపై శ్రీవారు విహరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డి, కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. స్వామి వారి ఉత్సవాల సంద ర్భంగా డిఎస్పి శ్రీలత ఆధ్వర్యంలో పట్టణ సిఐ పుల్లయ్య, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, బందోబస్తు చర్యలు చేపట్టారు.

### ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రామిరెడ్డి మృతి

### నేడు ప్రైవేట్ పాఠశాలలకు సెలవు



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రామిరెడ్డి మృతి తీరని లోటని అపుస్మా జిల్లా అధ్యక్షులు పుల్లారెడ్డి నాయకులు చంద్ర తెలిపారు. ఆయన మృతికి సంతాపంగా నేడు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రైవేట్ స్కూల్స్ కు ప్రకటించినట్లు తెలిపారు.

### ఖాద్రీశుడి భక్తులను మురిపించిన నాట్య మయూరి త్రివేణి



**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని లక్ష్మీ నరసిం హస్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయంలో సోమవారం రాత్రి చిన్నారుల నాట్య ప్రదర్శనలు గావించారు. కదిరి పట్టణానికి చెందిన మాదాసు సరస్వతి, మాదాసు నరేష్ ల కుమార్తె త్రివేణి నాట్య ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టు కుంది. నాట్య ప్రదర్శ నకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులు తమ ప్రదర్శన గావిం చారు. ఆలయంలో నిర్వహించిన నాట్య ప్రదర్శనలో త్రివేణి నాట్యం భక్తులను మైమరిపిం చింది. ఆలయంలో నిర్వహించిన ప్రదర్శన కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు తిలకించి చిన్నా రులను అభినందనలు తెలిపారు.

### వైభవంగా గాయత్రి పంచాయతన మండల పూజ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పాల్గుణ మాసం పౌర్ణమి మరియు లక్ష్మి దేవి పుట్టిన రోజు ను పురస్కరించుకొని సోమనాథ నగర్లోని కోదండ రామాలయంలో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గాయత్రి పంచాయతన మండల పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దాదాపు 10లక్షల లికిత నామ జపాలను బద్రపరచి స్థుపాన్ని గత నెల ఏర్పాటుచేసారు. అదే ప్రదేశంలో గాయత్రి పంచాయతనంలో గాయత్రి అమ్మవారు, కాశి విశ్వేశ్వర లింగం, శ్రీ మహావిష్ణువు, వినాయకుడు, సూర్యభగవానుడు తో గాయత్రి పంచాయతన విగ్రహ మండల పూజ కార్యక్రమం జరిగింది. సాయి ట్రస్ట్ ఆద్వర్యంలో ఫిబ్రవరి లో జరిగిన ప్రతిష్ట కార్యక్రమానికి విగ్రహ దాతలు మరియు ప్రతిష్టపన దాతలుగా శ్రీమతి సాయి ట్రస్ట్ అద్యక్షుడు మాతృమూర్తి వై.రుక్మిణి దాదాపు 60వేల ఆర్థిక సాయంతో ప్రతిష్ట జరగగా ఈ దినం వారి ఆర్థిక సాయంతో మండల పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉదయం తెల్లవారు జాము నుండి గణపతి హెూమం, రుద్రా హెూమం, పురుష సూక్తం, నారాయణ హెూమం, సౌరహెూమం, చండి హెూమం, నవగ్రహ హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవేంద్ర, నారాయణ నాయక్, మానూర్ నాగరాజు దంపతులు, ఆలయ కమిటి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ, నారాయణ సేవ కార్యక్రమం జరిగింది.



## గోవింద నామస్మరణతో మార్మోగిన ఖాద్రి నృసింహాలయం

కదిరి, మేజర్ న్యూస్ : శ్రీమత్ కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు పక్షం రోజులపాటు అత్యంత వైభవంగా జరుగుతు న్నాయి. ఉత్సవాలలో భాగంగా సోమవారం శేష వాహనంపై భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. సోమవారం ఉదయం కర్ణాటక, తమిళనాడు, రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. మరోవైపు స్వామివారి ఇలువేల్పులు సైతం స్వామివారి దర్శనానికి రావడంతో ఆలయ పరిసరాలు భక్తులతో నిండిపోయాయి. మహిళా భక్తులు ప్రమిదలను వెలిగించి స్వామివారి మొక్కులు తీర్చుకున్నారు. మరోవైపు భక్తులు గోవింద నామస్మర ణాలు చేస్తూ స్వామి వారిని దర్శించు కోవడానికి క్యూ కట్టారు. వేల సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో ఆలయ ఆవరణం గోవిందా గోవిందా అంటూ మార్మోగింది. శ్రీవారి బ్రహ్మ రథో త్సవం దగ్గర పడు తున్న కొద్దీ ఆలయానికి వేల సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారు

## చంద్రబాబును కలిసిన ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు బండారు కదిరప్ప



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును సోమవారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగతో పాటు ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబుతో సమావేశం అనం తరం ఎన్డీఏ కూటమికి మద్దతు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి కూటమి అభ్యర్థుల గెలుపుకు పనిచేయాలని మందకృష్ణ ఆదేశించారని ఆయన ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోనూ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం పని చేస్తామని బండారు కదిరప్ప తెలిపారు.

## డ్రగ్ ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చిన సీఎం జగన్ రెడ్డి



అనంతపురం సిటీ మేజర్ న్యూస్: :అన్నపూర్ణాంధ్రప్రదేశ్ ను డ్రగ్ ఆంధ్ర ప్రదేశ్ గా మార్చిన ఘనత సీఎం వైఎస్ జగన్ రెడ్డికే దక్కుతుం దని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ న్ఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నాలుగున్నర ఏళ్ల పాలనలో ఓటర్లు మత్తు పదార్థాలకు బానిసగా చేసి ఓట్లు దండుకోవాలనే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని కాలేజీల్లో డ్రగ్స్ సరఫరా యద్దేచ్ఛగా జరుగుతున్నాయన్నారు. యువత వైసీపీ రొచ్చులో పడకుండా జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో విలువైన ఓటు ద్వారా తమ భవిష్యత్ ను బంగారు మయంగా మార్చుకోవాలి తెలుపుతూ ఖచ్చితంగా రాష్ట్రానికి నారా చంద్రబాబు ఖ్యమంత్రిఅయితేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంటు అధ్యక్షులు ధనుంజయ నాయుడు ,రాష్ట్ర ప్రధనకార్యదర్శి బండి పరుశు రాం, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ నరసింహ, బిసి సాధికార సమితి డైరెక్టర్ కురబ నారాయణస్వామి,జిల్లా కార్యదర్శి రవి,మనోజ్, సాదిక్, తదితరుల పాల్గొన్నారు.

## శంకరగల్లులో ఎన్నికల ప్రచార సభను విజయవంతం చేయండి

### – ఉమ్మడి పార్టీల అభ్యర్థి డాక్టరు సునీల్

మడకశిర మేజర్ న్యూస్ : రాబోవు రోజుల్లో టిడిపి ఉమ్మడి పార్టీలదే రాజ్యాధి కారం చేపట్టేలా పార్టీ శ్రేణులు ,కార్యకర్తలు కార్యోన్ముఖులు కావాలని ఉమ్మడి పార్టీల అభ్యర్థి డాక్టరు సునీల్ కుమార్ దిశానిర్దేశం చేశారు. సోమవా రం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గుడిబండ మండలం శంకరగల్లు గ్రామంలో మంగళవారం నిర్వంచ తలపెట్టిన ఎన్నికల ప్రచారానికి సంబంధించి పార్టీ సీనియర్ నాయకులతో అభ్యర్థి సునిల్ చర్చించి విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశం లో మాజీ ఎమ్మెల్యే ఈరన్న, రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కన్వీనర్ పాండురంగప్ప, మాజీ జెడ్పిటిసి నరసింహా మూర్తి ,జిల్లా కార్యదర్శి రవిభూషన్, మాజీ ఎంపీ పీలు అరుణ ఆదినారాయణ, అశ్వత్తరామప్ప, బజ్జప్ప, జనసేన రంగస్వా మి, శివాజీ, పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్రనర సింహ,మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్,లెజెండ్ సుధాకర్, కృష్ణ మూర్తి, నరసే గౌడ్ రమేష్ ,నరేష్, ఈశ్వర్ సాగర్ పాల్గొన్నారు.



## సిపిఎస్ రద్దుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

### - యుటిఎఫ్ సత్య సాయి జిల్లా శాఖ డిమాండ్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సిపిఎస్ రద్దుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని యూటీఎఫ్ శ్రీ సత్య సాయి జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శ్రీ సత్య సాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నేడు ధర్మవరం పట్టణ యూ. టి. ఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నందు జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శెట్టిపి జయ చంద్ర రెడ్డి, సుధాకర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలని, రెండు దశబ్దాల కాలంగా యూ. టి. ఎఫ్. స్వతంత్రంగాను, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల కార్యాచరణలోను మండల స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకూ అనేక పోరాటాలు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్బంగా యూ. టి. ఎఫ్. రాష్ట్ర శాఖ ప్రచురించిన జిపిఎస్ అవగాహన కరదీపికను వారు విడుదల చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో 2024 మే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు, ఉద్యోగ ఉపాధ్యాయుల అకాంక్షలకు అనుగుణంగా స్పందించి %జూూ% ను రద్దు చేసి,దాని స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించే విధంగా పునః సమీక్షించాలని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, అదేవిధంగా మీనాహాయింపు అర్హతగల వికలాంగ ఉపాధ్యాయులకు, దీర్ఘ కాళికా జబ్బులు గల వారికి గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లల గల తల్లులకు, తదితరులకు ఎన్నిక విధులనుంచి మినహాయింపు ఇవ్వాలని వారు కోరారు. ప్రస్తుతం రంజాన్ మాసంలో ముస్లిం ఉపాధ్యాయుల కు 10వ తరగతి స్పాట్ వాల్యుయేషన్ సమయంలో వారికి అవసరమైన సౌకర్యాలు, మినహాయింపులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు భూతన్న, కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా కార్య దర్శులు తహీర్ వలీ, శివ శంకర్, లక్ష్మి నారాయణ, నరేష్, ఆడిట్ కమిటీ సభ్యులు ఆజం బాషా తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతో ఆనందంగా ఉన్నాం

### – ఫ్యాన్ గుర్తుకే మా ఓటు అంటున్న ప్రజలు



శింగనమల మేజర్ న్యూస్ :ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతో ప్రజలు ఆనందంగా ఉన్నారని, ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా ప్రజలు ఓటు ఫ్యాన్ గుర్తుకు వేసి జగనన్నను గెలిపించుకుంటామన్నారని ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు, ఎంపీ అభ్యర్థి ఎం. శంకర్ నారాయణ అన్నారు. శింగనమల మండలం లోలూరు, రఘునాథపురం, ఆకులేడు, నాగులగుడ్డం, నాగులగుడ్డం తండా గ్రామాల్లో "మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు గడపగడపకు వైయస్సార్ ఎన్నికల ప్రచారాన్ని పార్టీ నాయకులు, జిల్లా అధ్యక్షులు పైల నరసింహయ్య, ఆలూరు సాంబ శివారెడ్డితో కలసి వీరాంజనేయులు, శంకర్ నారాయణ, చేపట్టారు. ముందుగా పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి శాలువా పూలమాలలతో సన్మానించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలను, అవ్వ తాతలను పలకరిస్తూ వైఎస్సార్సీపీ చేసిన మేలును వివరించారు. వైసీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని, రాబోయే ఎన్నికలలో ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన జగనన్నదే విజయమన్నారు. టిడిపి, జనసేన, బిజెపితో పాటు ఎన్ని పార్టీలు కూటమిగా ఏర్పడి కుట్రలు పన్నినా జగనన్నని తాకలేరన్నారు. గత టిడిపి పాలనలో పాలకులు దోచుకోవడానికి మాత్రమే పరిపాలించారన్నారు. వైఎస్ఆర్సిపి ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరిస్తుందన్నారు. వెళ్లిన ప్రతి గ్రామంలో సంక్షేమం కనిపిస్తోందని, టిడిపి ఎన్ని కూటములతో వచ్చినా ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తామని ప్రజలు వారి మాటను తెలియజేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు ఎంత మందితో వచ్చినా జగనన్న సింగల్ గా అఖండ మెజారిటీతో మళ్లీ తమ నాయకుడిని ముఖ్యమంత్రిగా చేసుకుంటామని ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.

రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థికి, ఎంపీ అభ్యర్థికి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. పల్లెనిద్ర ద్వారా గ్రామాల్లోని ప్రజలతో సమావేశాలు నిర్వహిస్తూ వారితో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకొని ఆ గ్రామాల్లో బస చేయడం వల్ల ప్రజలకు మరింత దగ్గర అవడం ఎంతో సంతోషం ఇస్తుందన్నారు. ప్రభుత్వం వచ్చాక చెప్పిన ప్రతి హామీని నెరవేరుస్తారని ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ బొమ్మన శివరాంరెడ్డి, బండి లలిత, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇఫ్తార్‌లో పాల్గొన్న బి.ఎస్ మక్బూల్

కదిరి, మేజర్ న్యూస్ :
పట్టణంలోని మద నపల్లి రోడ్ ఆల్ ఖైర్ మజీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తియార్ కార్యక్రమంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ పాల్గొ న్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉదయం దాదాపు 5 గంటల నుండి రోజం తా ఉపవాస దీక్షలో ఉన్న మైనారిటీ సోద రులు సాయంత్రం ఆరు న్నర గంటలకు దీక్షలు విరమించారు. ఉపవా స దీక్షల విరమించిన అనంతరం మసీదులో నిర్వహించిన రోజువారి ప్రార్థనలలో పాల్గొ న్నారు. ఈ కార్యక్ర మంలో వైఎస్ఆర్సిపి నాయకులు పరికి సాధిక్ భాష, మున్సి పల్ కౌన్సిలర్లు స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.



## హత్యకు గురైన కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దుద్దుకుంట



నల్లమాడ, మేజర్ న్యూస్ :మండలంలోని పుటాలపల్లి గ్రామానికి చెందిన అమర్నాథ్ రెడ్డి సోమవారం ఉదయం దారుణ హత్యకు గురయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దొడ్డికొండ శ్రీధర్ రెడ్డి గ్రామానికి చేరుకొని మృతుడికి భౌతికకాయంపై పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంత రం కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. నిందితులను పట్టు కొని వారికి శిక్ష పడేలా చూడాలని అధికారు లకు ఎమ్మెల్యే సూచిం చారు. ఎమ్మె ల్యేతో పాటు పలువు రు నాయకులు నివా ళు లర్పించిన వారిలో ఉన్నారు.

# వడ్డెర్లకు ద్రోహం చేసిన పార్టీలకు గుణపాఠం చెబుతాం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వడ్డేర్లకు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు కేటాయించని ప్రధాన పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని వడ్డేర నాయకులు హెచ్చరించారు. వడ్డేర నాయకుడు న్యాయవాది అయిన ఎస్ఆర్ ఆంజినేయులు ఆధ్వర్యంలో స్థానిక సరస్వతి విద్యామందిరంలో చిలమత్తూరు, గోరంట్ల, వడ్డేర సంఘ నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 40లక్షల మంది వడ్డేర్లు వున్నామని ప్రతి పార్టీ తమకు జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించి అభ్యర్థి పార్లమెంటులో తమ గళాన్ని వినిపించే విధంగా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అయితే ఆ హామీకి వ్యతిరేకంగా ప్రధాన పార్టీలైన టిడిపి, వైసిపి తమకు సీట్లు కేటాయించకుండా ద్రోహం చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 42నియోజకవర్గాలలో తాము ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే విధంగా ఉన్నప్పటికి తమకు ప్రధాన పార్టీలు ద్రోహం చేశాయని, వారికి గుణపాఠం చెప్పడానికి 42నియోజకవర్గాలలో తాము స్వతంత్రులుగా పోటీ చేయనున్నామని ఆయన తెలిపారు. గత 76సంవత్సరాల నుండి తాము పార్టీల జెండాలను మోయడానికే పరిమితమయ్యామని, పదవులు పొందడంలో మోసింపబడుతున్నామని, నేడు మా యువత మరోసారి మోసగించడాన్ని గుర్తించి పోరాడడమే ఏకైక మార్గంగా గుర్తించారని, బడుగు, బలహీన వర్గాలకు నాయకుల్ని చేయడంలో వెనకడుగు వేస్తున్న ఈ పార్టీలను రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామన్నారు. మమ్మల్ని గుర్తించని పార్టీలకు మేం ఎందుకు ఓటు వేయాలి, మా ఓట్లు మాకే అనే నినాదంతో వడ్డేర కులస్తులను రాష్ట్ర వ్యాప్తంగా చైతన్య పరుస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డేర నాయకులు దేవేంద్రరాజు, గోవిందరాజులు, సుధాకర్, మహేశ్, సోమశేఖర్, త్యాగరాజు, సురేంద్ర, మహేంద్రరాము, రమేశ్, మనోహర్, శ్రీనాథ్‌లు పాల్గొన్నారు.

## భూ వివాదం..
# ఇరువర్గాల ఘర్షణ..
### -పోలీస్ స్టేషన్ కు చేరిన పంచాయతీ



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ మండల పరిధిలోని వెంకటరెడ్డి పల్లి సమీపం జాతీయ రహదారి ప్రక్కన భూ వివాదంలో ఇరు వర్గాల చిన్నపాటి ఘర్షణలు చోటు చేసుకున్నాయి. దీంతో భూమి పంచాయితీ అమ్మవారి పల్లి కియా ఇండస్ట్రీస్ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేరింది. వివరాల్లోకి వెళితే వెంకట్ రెడ్డి పల్లి పంచాయతీ పరిధిలో 68సర్వే నంబర్లు 66 ఎకరాల భూమి ఉంది. ఈ భూమిలో 90సంవత్సరాల క్రితం కొండాపురం, కోనాపురం గ్రామానికి చెందిన రైతులకు 34 ఎకరాలు పట్టా ఇచ్చారని కోనాపురం కి చెందిన వెంకటరామిరెడ్డి, నారాయణరెడ్డిల ఆ భూమిలో జెసిబిలు పెట్టి ముళ్లకంచెలను తొలగిస్తుండగా వెంకట్ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన దత్త రెడ్డి, రవి శేఖర్ రెడ్డిలు ఈ భూమి మా పిత్రాజితమని మీకు ఎటువంటి సంబంధం లేదని మీరు ఈ భూమిలో ఎలా పనులు చేయిస్తారు. నిలుపుదల చేయాలని ఇరు వర్గాలు చిన్నపాటి ఘర్షణలు చోటు చేసుకున్నాయి. దీంతో కియా ఇండస్ట్రీస్ పోలీస్ స్టేషన్లో ఇరువురు ఫిర్యాదు చేసుకున్నారు. దీనిపై కియా ఇండస్ట్రీస్ ఎస్ఐ రంగడును వివరణ కోరగా దత్త రెడ్డి, గిరినాథ్ రెడ్డిలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆ భూమి హైకోర్టులో ఉన్నదని భూమి పనులు నిలుపుదల చేయాలని కోరినట్లు తెలిపారు. అయితే ఎస్సై రంగడు ఇరువురి పత్రాలను తీసుకురావాలని తెలియజేశారు.

## వైసిపి నుంచి 21 కుటుంబాలు
# తెలుగుదేశం పార్టీలోకి చేరిక



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం గణపతి పల్లి గ్రామానికి చెందిన 7 కుటుంబాలు కురుబ నారాయణప్ప, మాజీ వాలంటీర్ మారుతి, కురుబ రమేష్, కురుబ సురేష్, కురుబ జగదీష్ వడ్డే రవి, వడ్డే రాజేష్, కుటుంబాలు వైసిపి పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. సోమందేపల్లి మండలం కొనతట్టు పల్లి గ్రామానికి చెందిన 7 వైసీపీ కుటుంబాలు కుమార్, నరసింహ, సయ్యద్ బాషా, కురుబ అదెప్ప, కె రాము, లక్ష్మీపతి, తదితర కుటుంబాలు వైసిపి పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పెనుకొండ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన ఎం రామాంజనేయులు, ఎం పెద్దన్న, ఎం గంగాద్రి, ఎం వెంకటరాముడు, ఎం సురేష్ 7 వైసీపీ కుటుంబాలు వైసిపి పార్టీ వీడి పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి సవితమ్మ పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## సేవారత్నం పురస్కారం
# అందుకున్న కన్నా వెంకటేష్

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలో రెడ్ క్రాస్ సొసైటీ అనే స్వచ్ఛంద సేవా సంస్థలు ఏర్పాటు చేసి అతి కొద్ది సంవత్సరాలలోనే ప్రజల మన్ననలు పొంది మంచి గుర్తింపును పొందిన ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు అధ్యక్షులు కన్నా వెంకటేష్ జన సేవా సొసైటీ ఆధ్వర్యంలో సేవారత్నం పురస్కారమును అందుకున్నారు. ఇటీవల అనంతపురం పట్టణంలో కేఎస్ఆర్ డిగ్రీ కాలేజ్ జన సేవా సొసైటీ ఆధ్వర్యంలో యూత్ పార్లమెంట్ జరిగిన జన సేవా రత్నం పురస్కారంలో ధర్మవరం కి చెందిన కన్నా వెంకటేష్ చేస్తున్న రక్త దాన సేవలకు గాను ముఖ్య అతిథులుగా విచ్చేసిన సత్య కుమార్.. బిజెపి నేషనల్ కార్యదర్శి, జన సేవా సొసైటీ వ్యవస్థాపకులు ఆదిశేషు చేతులు మీదుగా జనసేవ యూత్ పార్లమెంట్ అవార్డు జ్ఞాపక ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. అనంతరం కన్నా వెంకటేష్ మాట్లాడుతూ నా ఈ సేవా కార్యక్రమాలను గుర్తించి ఇటువంటి అవార్డు ఇవ్వడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. రక్తదానం అవసరమైన వారికి నా సాయి శక్తుల రక్తాన్ని అందించి ప్రాణాన్ని నిలబెట్టడమే నా లక్ష్యము అని తెలిపారు. రక్తదాన విషయములో అపోహలను ప్రతి ఒక్కరూ విడనాడాలని తెలిపారు. అన్ని దానముల కన్నా రక్తదానం మిన్న అని, రక్త దానమునకు విలువ కట్టలేమని, అది పునర్జన్మతో సమానమని తెలిపారు.



## మున్సిపల్ పన్నులపై వడ్డీ
# మాఫీని సద్వినియోగం చేసుకోండి
### - మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మున్సిపల్ పరిణులపై వడ్డీ మాఫీని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆదా చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆస్తి, కాలీజాగా, నీటి పన్నులు, దీర్ఘకాలిక పన్నులు ఈ నెల 31వ తేదీ లోపు ఏక మొత్తంగా చెల్లించినట్లయితే వడ్డీ మినహాయింపు వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ఉత్తర్వులు మేరకు ఈ అవకాశం కల్పించబడిందని తెలిపారు. ఈ వడ్డీ మాఫీ పొందాలంటే పన్ను చెల్లింపు దారులు బకాయి ఉన్న మొత్తాన్ని ఈ ఆర్థిక సంవత్సరముతో సహా ఒకేసారి చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. కేవలం ఆరు రోజులు గడువు ఉన్నందున ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. పన్ను చెల్లింపులను ఎల్పీ సర్కిల్ నందు గల సచివాలయము పార్థసారధి నగర్-2 సచివాలయము, గీతా నగర్ సచివాలయం వద్ద చెల్లించవచ్చునని తెలిపారు. సెలవు రోజులలో కూడా ఈ పన్ను చెల్లింపు కేంద్రములు పనిచేస్తాయని తెలిపారు.

## బి కే ని కలసిన ఉమ్మడి
# జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షుడు భూషణ్



**తాడిమర్రి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డీకే పార్థసారధిని ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ సోమవారం ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు సేల్వా కప్పి బొకేతో అభినందించారు. రాబోయే ఎన్నికల్లో తెదేపా తరపున అఖండ మెజారిటీతో గెలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాగి ఎల్లప్ప ,అశ్వర్థ ,గోపాల్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు

# ఓటు నమోదుకు ఏప్రిల్ 15 వరకు గడువు
### -ఆర్డిఓ, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా అందరికీ ఓటు హక్కు కల్పించేందుకు కేంద్ర ఎన్నికల అధికారి కార్యాలయం ఆదేశాల మేరకు ఏప్రిల్ 15వ తేదీ వరకు గడువు పెంచడం జరిగిందని ఆర్డిఓ, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కొత్త ఓటు నమోదుకు మరో చివరి అవకాశమును యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదుకు అర్హులనే తెలిపారు. ఓటు నమోదుకు ఆధార్ కార్డు లేదా పదవ తరగతి మార్కుల లిస్టు, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, సెల్ నెంబర్ తో కూడిన చిరునామాలు సమర్పించాలని వారు తెలిపారు.

# సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండలం మున్సిపాలిటీ పరిధిలో అర్బన్ కాలనీ, ఎన్ టి ఆర్ కాలనీ, అంబేద్కర్ మెయిన్ బజార్ నుండి ఆర్టీసీ బస్టాండ్, శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ గాంధీ సర్కిల్ మీదుగా స్థానిక టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలతో కలసి ఇంటింటికి వెళ్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి మళ్లీ ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడును చేసుకుంటేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హత్య ఘటనా స్థలాన్ని పరిశీలించిన మాజీ మంత్రి పల్లె

నల్లమాడ, మేజర్ న్యూస్: నల్లమాడ మండలం లో కుటాలపల్లి గ్రామా నికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకు డు అమర్నాథ్ రెడ్డి దారు ణ హత్యకు గుర య్యారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆ గ్రామానికి వెళ్లి సంఘటన స్థలానికి వెళ్లి హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలిం చారు. అనంతరం ఎస్పీ మాధవరెడ్డి, డి.ఎస్.పి వాసుదేవన్, నల్లమాడ ఎస్సై రమేష్ బాబులకు సంఘటన జరిగిన పరిస్థితులపై హత్యకు గల కారణా లను అడిగి తెలుసు కుని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కుటుం బానికి న్యాయం చేయాలని సూచిం చారు. ఏది ఏమైనా తెలుగుదేశం నాయకుడు హత్యకు గురికావడం బాధాక రమన్నారు. ఆ కుటుం బానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలు అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. మాజీ మంత్రి పల్లె వెంట నియోజకవర్గంలో నాయకులు మండల నాయకులు పాల్గొ న్నారు.

## గోపాలకృష్ణను పరామర్శించిన గుండుమల తిప్పేస్వామి



మడకశిర మేజర్ న్యూస్ : ఓ భూ విదాంలో ప్రత్యర్థుల దాడిలో గాయపడి చికిత్స అనంతరం నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పట్టణానికి చెందిన వర్తక వ్యా పార ఆర్యవైశ్య సంఘం అధ్య క్షుడు గోపాలకృష్ణను సోమ వారం టిడిపి నియోజకవర్గ సమన్వయ కర్త గుండుమల తిప్పేస్వామి పరామర్శించారు. దాడి విషయం తెలుసుకుని బాదితుని నివాసంకు పార్టీ శ్రేణులతో కూడి వెళ్ళి ఆరోగ్యం పట్ల అశ్రద్ధను వీడి బాగా చూసుకోవాలని బాదితుడు గోపాల కృష్ణ కు సూచించారు. ఈయన వెంట రాష్ట్ర కార్యదర్శి డాక్టరు దోణి శ్రీనివాసమూర్తి ,తాలుక ఆర్యవైశ్య సంఘం అధ్యక్షు డు కట్టాకిషోర్ ,పట్టణ అధ్యక్షుడు మనోహర్ , కురువ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందప్ప,క్లష్టర్ ఇన్చార్జ్ నరేష్ కన్న , సోషియల్ మిడియా కన్వీనర్ బేగార్ల పల్లి రవి,కౌన్సిలర్ ఉమా శంకర్ ,తెలుగు యువ త అధ్యక్షులు తిమ్మరాజు, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కంబాలపల్లి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ లోకేశ్ పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యస్వామి రథోత్సవంలో మజ్జిగ పాకెట్ల వితరణ

హిందూపురం మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణం లో హెూ లీ ( కదిరి పున్నమి) పర్వదినాన్ని పురస్కరించుకొని తమి లియన్స్ ఎంతో భక్తి శ్రద్ధలతో శ్రీ సుబ్ర హ్మణ్య స్వామి రథోత్సవ వేడు కలు సోమవారం నాడు ఘనం గా నిర్వహించారు. సుబ్రహ్మణ్య స్వామి భక్తాదులు ఎంతో భక్తి శ్రద్ధలతో శరీర భాగాలకు ఇనుప కడ్డీలు గుచ్చుకొని రథోత్సవం లాగుతున్న సన్నివేశాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకు న్నాయి, ఎర్రటి ఎండలో ఎంతో భక్తిశ్రద్ధలతో సుబ్రమణ్య స్వామి భక్తాదులు రథోత్స వాన్ని లాగుతున్న దృశ్యాలను చూడడానికి వేలాది మంది భక్తులు విచ్చేసి సంబరప డ్డారు, ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షుడు కరణం నాగేష్ ఆధ్వర్యంలో రథోత్సవ వేడుకలు తిలకించడానికి విచ్చేసిన సుబ్రమణ్య స్వామి భక్తాదులకు, పట్టణ వాసులకు మజ్జిగ ప్యాకెట్లు వితరణం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. సుబ్రహ్మణ్యస్వామి రథోత్సవ వేడుకల తిలకించడానికి విచ్చేసిన వారికి చల్లని మజ్జిగ పంపిణీ చేయడంతో వారికి కాస్త ఉపశయనం కలిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ వెంకట శివప్ప, ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు అర్జున్ నాయక్, సాయి ప్రజిత్, ఉదయ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



# తెదేపా నాయకుడు అమర్నాథ్ రెడ్డి దారుణహత్య

**– సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ, డిఎస్పి**





**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ మండలం కుటాలపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు అమ ర్నాథ్ రెడ్డి (40)కేవలం వ్యక్తిగత కారణాలతోనే గుర్తు తెలియని వ్యక్తు లు హత్య చేశారని ప్రాథమిక విచారణలో వెల్లడైందని డీఎస్పీ వాసుదేవన్ తెలిపారు. మృతుడి భార్య సుధ మ్మ పోలీసులకు ఫిర్యా దు వివరాలు మా గ్రామంలో నా భర్తకు, మా కుటుంబానికి ఎటువంటి విభేదా లు, భూ సమస్యలు లేవని తన భర్త హత్య చేయడానికి కారణా లను, వర్గ కక్షలు లేవు అన్నారు. వ్యవ సాయం, పాడి గేదెల ద్వారా జీవనం సాగిం చేవారని ఫిర్యాదులు పేర్కొన్నారు. నల్ల మాడ మండ లం కుటా లపల్లి లో ఆదివారం రాత్రి జరిగిన అమ ర్నాథ్ రెడ్డి హత్య ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి, డీఎస్పీ వాసు దేవన్ తో కలసి సోమవారం పరిశీలిం చారు. వెంటనే రంగం లోకి దింపిన డాగ్స్ స్కోడా దింపి మామిడి తోటలో నుంచి మృతుడు అమర్నాథ్ రెడ్డి ఇంటి వరకు కుక్క లు రావడం జరిగింది. అక్కడ నుంచి ఎక్కడికి వెళ్లకుండా తిరిగి తోట వైపే డాగ్ స్క్వాడ్ కూడా వెళ్ళింది. ఈ హత్య కేసును వెంటనే ఛేదించాలని పోలీస్ సిబ్బందిని ఆదేశిం చారు. ఈనేపథ్యంలో హత్య ఘటనకు సంబంధించిన ప్రాథమిక వివరాలను వెల్లడిస్తూ పుట్టపర్తి డీఎస్పీ ప్రకటన విడు దల చేశారు. నల్లమాడ మండలం కుటాలప ల్లికి చెందిన అమర్నాథ్ రెడ్డి వ్యక్తిగత కారణా లవల్లే గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఉంటారని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు. ఈ హత్యకు ఎటువంటి రాజకీయ కోణం లేదని, కేవలం వ్యక్తిగత కారణాలతోనే ఈ హత్య జరిగి ఉండవ చ్చని తెలుస్తోందని, ఇప్పటికే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టా మని త్వరలోనే అమ ర్నాథ్ రెడ్డి హత్యకు గల కారణాలను వెల్లడిస్తామని డీఎస్పీ తెలియజేశారు. ఇది ఇందులో నల్లమడ ఎస్సై రమేష్ బాబు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# వైసిపి నాయకులతో ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ ఆత్మీయ సమావేశం



గాండ్లపెంట, మేజర్ న్యూస్ : కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మ క్బూల్ సోమవారం మండల కేంద్రంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల నాయ కులు, కార్యకర్తలు, అభిమానులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాబోయే ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు అనుసరించాల్సిన వ్యూహాలు, విధి విధానాలు వారికి సూచించారు. అదేవి ధంగా మండలంలోని అన్ని వర్గాలతో పాటు క్రింది స్థాయి కార్య కర్తలను సైతం కలుపు కొని ఎన్నికల సంగ్రా మంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతిపక్ష పార్టీల మోసపూరిత హామీ లను ప్రజలకు తెలియ జేయాలని సూచిం చారు. రాష్ట్రాన్ని దోచుకోవాలని చూస్తున్న ప్రతిపక్షాలకు ఏమాత్రం అవకాశం కల్పించిన నష్టపోయేది సామాన్య ప్రజలేనని మరోసారి ప్రతి ఒక్కరికి గుర్తు చేయాలన్నారు. సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధిని ఏక కాలంలో చేసి చూపించిన సీఎం జగనన్నని రెండవ సారి ముఖ్య మంత్రిని చేయడంతోనే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా కొక్కంటి జ్యోతి మహోత్సవం..

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొక్కంటిలో సోమ వారం శ్రీ కదిరి లక్ష్మీ నరసింహస్వామికి కొక్కంటి జ్యోతి మహో త్సవము ఘనంగా నిర్వహించారు. కదిరిపౌర్ణమి సందర్భంగా ప్రతి సంవత్సరం కొక్కంటి గ్రామంలో జ్యోతి ఉత్సవం నిర్వహిం చడం జరుగుతుంది. కొన్ని సంవత్సరాలగా కొక్కంటి పాలెగాళ్లు (ఏకిల నాయుడు) వంశీయులు ఆధ్వ ర్యంలో జ్యోతి ఉత్సవం కొనసాగిస్తు న్నారు. దినకర ప్రసాద నాయుడు మాట్లాడు తూ పూర్వం నుండి తమ పూర్వీకులు నుంచి కదిరి లక్ష్మీన రసింహస్వామి బ్రహ్మో త్సవాల సందర్భంగా కదిరి పౌర్ణమి రోజు గ్రామం నుండి జ్యోతిని శ్రీవారి ఆల యానికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ



కార్యక్రమంలో జ్యోతి ఉత్సవం లో కొక్కంటి గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో అయ్యప్ప జన్మదిన పూజలు

ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ :
మండల కేంద్రానికి అతి సమీపంలో ఎం.కొత్త పల్లి బంగారు బండపై వెలసిన శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి ఆలయంలో సోమ వారం అయ్యప్ప స్వామి వారి జన్మదినం సందర్భంగా ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయు లు నాయుడు ఆధ్వర్యంలో భక్తిశ్ర ద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ప్రతి యేటా పాల్గుణ మాసంలో ఉత్తరా నక్షత్రం రోజు అయ్యప్పస్వామి జన్మదినం సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. తెల్లవారు జామున నుండి స్వామివారి మూల విరాట్ విగ్రహా నికి పసుపు,కుంకుమ అర్చనలు, పాలు, పెరుగు, నెయ్యి, తేనే, గంధం, పంచ ఫలాలు వివిధ రకాల సుగంధ ద్రవ్యా లతో అభిషేక పూజలు నిర్వహించి,పట్టు వస్త్రాలు, పుష్ప అలం కరణలతో మహా మంగళ హారతి నీరజ నాలు సమర్పిం చారు. స్వామివారి నామస్మ రణాలతో భక్తులు కాయ కర్పూరం సమ ర్పించారు. దర్శనం చేసుకొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజే శారు.



## అక్క దేవతల ఆలయంలో ప్రత్యేక పూజలు

**– అన్నదాన సత్రానికి రూ.20వేలు విరాళం**

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని అల్లాపల్లి పంచాయతీ గ్రామ సమీపాన వెలసిన శ్రీ అక్కదే వతల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. పూజలలో కో నల్లమాడ మండలం గోపేపల్లి గ్రామానికి గంగులప్ప, అక్కు లప్ప, మల్లికార్జున, కవిత, సురేష్ బాబు, అనిత లతో పాటు వీరి కుమారుడు ఫణీంద్ర యాదవ్, జస్మిత్ కుటుంబ సభ్యులు ఆధ్వర్యం లో ఆలయం వద్ద అన్నదాన సత్రా నికి రూ. 20,000 విరా ళాలు అందజే సినట్లు పూజారి వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగానే విరాళం అంద జేసిన దాతలకు అర్చకులు ధన్యవాదాలు తెలియ జేశారు.



# వైకాపా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని డ్రగ్స్ రాజధానిగా మార్చేశారు

**మడకశిర మేజర్ న్యూస్ :** విశాఖ తీరంలో 25 వేల కిలోల డ్రగ్స్?ను సీబీఐ, కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకోవడంపై మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం ఉమ్మడి పార్టీల అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ స్పందించారు. ఈ డ్రగ్స్ రాకెట్?లో వైఎస్సార్సీపీ ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని అంటూనే రాష్ట్రాన్ని డ్రగ్ ఆంధ్రాగా, డ్రగ్స్ రాజధానిగా మార్చి వేసారాని ఆయన ఆరోపించారు. వైఎస్సార్సీపీ మాఫియా వల్ల ఆంధ్రప్రదేశ్ దేశానికి డ్రగ్ రాజధాని గా మారిందని సునీల్ కుమార్ ఆరోపించారు. విశాఖ పోర్టులో 25000 కిలోల డ్రగ్స్ని సీబీఐ స్వాధీనం చేసుకోవటం షాక్ కి గురి చేసిందన్నారు. త్వరలో జరుగ నున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఈ డ్రగ్స్ ద్వారా ఏం చేయాలను



కుందని ప్రశ్నించారు. పోలీసులు, పోర్ట్ ఉద్యోగులు సహకరించకపోవడం అధికార పక్ష ప్రమేయం స్పష్టమవుతోందని ఆరోపించారు. ఇంత భారీ స్థాయిలో డ్రగ్స్ ఏపికి ఎలా చేరాయన్నది ప్రశ్నార్థకం గా మారిందన్నారు. ఒకపక్క విశాఖపట్నంలో ఈ డ్రగ్స్ బ్రెజిల్ నుంచి వచ్చాయని ప్రజలతో సత్సంబంధాలు కలిగినటువంటి వైఎస్ఆర్సిపి ప్రభుత్వమే ఈ అరాచకానికి పాల్పడుతుందని చెప్పవచ్చు. ఇది వైఎస్ఆర్సిపి కుట్రలో భాగమే అని చెప్పడానికి బ్రెజిల్ అధ్యక్షులకు ట్విట్టర్ ద్వారా విజయసాయిరెడ్డి శుభాకాంక్షలు తెలపడం చూస్తుంటే వీళ్లిద్దరి మధ్య కుదిరిన ఒప్పందమే విశాఖపట్నం డ్రగ్స్ మాఫియా అని తెలుసుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు . ఈ విపత్తుకు కారణమైన వారిని పట్టుకుని శిక్షించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన డిమాండ్ చేశారు.

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టొద్దు

- వ్యక్తి గతంగా కించపరిచినా చర్యలు – 24 సమస్యాత్మకగ్రామాలు గుర్తింపు
- సరిహద్దు ప్రాంతాల్లో 9 చెక్ పోస్టులు ఏర్పాటుకు చర్యలు – సీఐలు రాజ్ కుమార్, మనోహర్

మడకశిర మేజర్ న్యూస్ : ఎన్నికల సమర కాల వ్యవ ధిలో ఎటువంటి పరిస్థి తుల్లోను సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులుపెట్టవద్దని మడకశిర గ్రామీణ, పట్టణ సీఐలు రాజ్ కుమార్, మనోహర్ లు ఘాటుగా హెచ్చరించారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంయుక్త విలేకర్ల సమా వేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉందన్న విషయం గమనించాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించి ఎన్నికల నిబంధనలు పాటించాలని కోరారు. ప్రధానంగా సోషల్ మీడియాపై పూర్తి స్థాయిలో నిఘా వుంచినట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో సోషల్ మీడి యా పోస్టులను పరిశీలించి చర్యలు తీసుకోవడానికి ఒక కమిటీ ఉంటున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈకమిటీ సూచనల మేరకు నిబందనలను అతిక్రయించే సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా సోషల్ మీడియాలో వైషమ్యాలు పెంచే పోస్టులు ఎటువంటి పరిస్థితుల్లోను పెట్టకూడ దన్నారు.

అదే విధంగా రెచ్చగొట్టే, వ్యక్తిగతంగా కించ పరిచే పోస్టులు పెట్టినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంలో వాట్సప్ గ్రూపుల అడ్మిన్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని



కోరారు. తప్పుడు పోస్టులకు ఆయా గ్రూపుల అడ్మిన్లు తప్పనిసరిగా బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

వీటిలో భాగంగానే ఎన్నికల నిబంధ నలను ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పాటించాలని కోరారు. ఎన్నికల నేపథ్యంలో నియో జక వర్గం పరిధిలోని సరిహద్దులో 9 చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడడంలో భాగంగా అధికారికంగా 24 సమస్యాత్మక గ్రామాలను గుర్తించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే సమస్యాత్మక గ్రామాల్లో ఎన్నికల సందర్భంగా ముందస్తుగా భారీ బందో బస్తు ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



# నేడు సూర్య,చంద్రప్రభ వాహనాలపై శ్రీవారు..

కదిరి, మేజర్ న్యూస్ : ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారు సూర్య చంద్ర ప్రభ వాహనాలపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఉదయం తిరువీ ధులలో మంట పోత్స వం నిర్వహిస్తారు. పగలు స్వామివారు సూర్యప్రభ వాహనంపై, రాత్రి చంద్రప్రభ వాహనంపై దర్శనం భాగ్యం భక్తులకు కల్పించడం జరుగుతుందని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణానికి చెందిన అంబే ఆదిమూర్తి కుమారులు అంబే శ్రీరామమూర్తి, డాక్టర్ అంబేద్కర్ రామచంద్ర ఉభయదారులుగా వ్యవహరించనున్నారు.

## హమాలి కాలనీలో
# పోలీసుల దాడులు..

- విదేశీ మద్యం బాటిళ్లు స్వాధీనం
- ఒకరి అరెస్టు... వివిధ బ్రాండ్లకు చెందిన 39 మద్యం బాటిళ్లు స్వాధీనం
- వీటిల్లో డిఫెన్స్ లిక్కర్, ఫారిన్ లిక్కర్ బ్రాండ్లు ఉన్నాయి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని హమాలీ కాలనీకి చెందిన భరత్ రెడ్డి అనే వ్యక్తిని టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. వాటికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఇతను మాజీ సైనికోద్యోగుల కార్డులను సేకరించి బెంగుళూరులోని ఆర్మీ క్యాంటీన్ లో మద్యం బాటిళ్లు కొనుగోలు చేసి ఇక్కడ వాటిని అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకునేవాడు. ఫారిన్ బ్రాండ్ మద్యం కూడా బెంగుళూరులో కొని ఇక్కడికి అక్రమంగా తీసుకొచ్చాడు. ఈ సమాచారం టూటౌన్ సి.ఐ క్రాంతికుమార్ కు అందడంతో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు... అనంతపురం డీఎస్పీ జి.వీరరాఘవ రెడ్డి పర్యవేక్షణలో, టూటౌన్ సి ఐ క్రాంతి కుమార్ ,ఎస్సై లు రుష్యేంద్ర బాబు మరియు సలామ్



ఖాన్ లు , సిబ్బంది బృందంగా వెళ్లి హమాలీకాలనీ లోని ఓ అపార్టుమెంట్లో నిల్వ ఉంచిన 39 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అక్రమం గా మద్యం నిల్వ ఉంచిన భరత్ రెడ్డిని రిమాండ్ క తరలించినట్లు వారు తెలిపారు.

# వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ

నల్లచెరువు, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలో ఎస్సై లింగన్న తనిఖీలు చేపడుతున్నారు. సోమవారం మండల కేంద్రంలోని బస్తాన్ కోడలు సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. బస్సులు, కార్లు ఇతర వాహ నాలు ఆపి. తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికులు బ్యాగులు ఇతర వాటిని పరిశీలించారు. ఎన్నికల సందర్భంగా మద్యం, ఎక్కువ మొత్తంలో నగదు తరలిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల ముగిసే వరకు మరింతగా తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. తనిఖీలలో ఎస్ఐతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఐఎఫ్‌పి ప్యానల్ ధ్వంసం

లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన లేపాక్షి లోని ఓరియంటల్ పాఠశాలలో పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షిస్తున్న డిఓ, ఉపాధ్యాయులు, మాస్ కాఫీ రేటింగ్‌కి తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నారని విద్యార్థులు ఐఎఫ్‌పి ప్యానల్ ను ధ్వంసం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై ప్రధానోపాధ్యాయులు గిరి ని వివరణ కోరగా శనివారం ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానన్నారు.ఈ విష య మై పోలీసులు పాఠశాలలో వున్న సిసి టివి లో వున్న పోటే జి ద్వారా దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపి పేర్కొన్నారు.



# కుప్పం నియోజకవర్గ మహిళలతో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖాముఖి



# జాతి వైరం మరిచి జత కట్టాయి..

**– నిత్యం తన్ను సచ్చే మానవ జాతికి స్ఫూర్తినిస్తున్న పిల్లి, కోతి**



మడకశిర మేజర్ న్యూస్ : అసూయ, రాగద్వేషాలతో నిత్యం తన్నుకు సచ్చే మానవ జాతికి తమ వైర్యాన్ని మరిచి పరస్పర సహకారంతో పిల్లి, కోతులు స్నేహ మేరా జీవితం స్నేహ మేరా శాస్త్రం అన్న భావన కలిగించేలా కలిసి హాయి నిస్తు చూపరులను ఆకట్టు కొంటున్న వైనం మడకశిరలో ప్రాంతంలో చోటు చేసుకుంది. నియోజక వర్గం పరిధిలోని రొళ్ల పోలీస్ స్టేషన్ ఆవరణంలో చోటు చేసుకొవడం చూపరులను కట్టిపడేసి ఆలోచనలో పడేసింది. భానుడి బగ బగల నుండి ఉపశమనం కోసం స్టేషన్ ఆవరణంలో నీడ కోసం చెట్టు పట్టున చేరిన చిన్న వానరాలు చిలిపి చేష్టలతో లీనమై వుండగా ఎటు నుండి వచ్చిందో ఓ పిల్లి వాటి మధ్యకు చేరింది. కొద్ది పాటి సమయంలో స్నేహ పూరితంగా పరస్పరం సహకరించు కుంటు పిల్లిని పడుకోపెట్టుకొని మమకా రంతో సపర్యలు చేస్తుండగా పిల్లి ఒదిగి మరి హాయిగా వైర్యాన్ని మరిచి మానవ జాతికి ఆదర్శంగా నిలిచాయి.

## ఎన్నికల మేనిఫెస్టో విడుదల




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో విద్యార్థుల మ్యానిఫెస్టోను ఏఐడీఎస్ఓ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి మహేష్ సోమవారం అనంతపురం లోని ఏఐడీఎస్ఓ జిల్లా కార్యాలయం లో విడుదల చేయడం జరిగింది. కొన్ని రోజుల్లోనే 2024 సార్వత్రిక ఎన్నికలు, రాష్ట్ర ఎన్నికలు జరగనున్నాయి. బాధ్యతాయుత దేశ పౌరులుగా విద్యార్థులమైన మనం ప్రముఖ పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది. రాజకీయాలు మనందరిని ప్రభావితం చేస్తాయి. ఉపాధ్యాయుల కొరత, శిథిలమైన భవనాలు ప్రభుత్వ విద్యారంగం లోని దుస్థితి. ప్రతి ఏటా విద్య యొక్క బడ్జెట్ ను తగ్గించడం మనం చూస్తున్నాము. దానితో ప్రభుత్వ విద్యాసంస్థలు నిధులు లేమితో సతమతమవుతున్నాయి. రాష్ట్రంలో పాఠశాల విద్యలో, వైద్య విద్యలో మార్పులు, నాలుగేళ్ల డిగ్రీ వంటివి జాతీయ విద్యా విధానం-2020 లో భాగమే. బైజూస్, ఐబి, ఎడెక్స్ వంటి లాభాపేక్ష కార్పోరేట్ విద్య సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంటుంది. నేడు జరుగబోతున్న 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏఐడీఎస్ఓ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి మహేష్, ఇ క్రింది డిమాండ్లను లేవనెత్తుతూ మ్యానిఫెస్టోను విడుదల చేయడం జరిగింది.

## నిత్య సురభి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమ ఆధ్వర్యంలో రంజాన్ మాసం కావడం వల్ల గుత్తి రోడ్డు మసీదు, రాణి నగరు మీన మసీదు, లాల్ బంద్ వీధి మసీదు పాతూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న పెద్ద మసీదు లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి నబిరసూల్ సహకరించారన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్ నిర్మల మురళి మాట్లాడుతూ.. ఈ రంజాన్ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులకు వారి కుటుంబాలకు అల్లా ఆయురారోగ్య ఐశ్వర్యాలు సిరిసంపదలు ప్రసాదించాలని అలాగే ఉపవాస దీక్షలో ఉన్న వారికి అల్లా శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తున్నామన్నారు. కార్యక్రమంలో 350 మందికి ఇఫ్తార్ విందు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## పెండింగ్ బకాయిలను చెల్లించాలి : అపస్

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(అపస్) జిల్లా కార్యాలయంలో సోమవారం అనంతపురం, సత్యసాయి ఉమ్మడి జిల్లాల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన అపస్ రాష్ట్ర సంఘటనా కార్యదర్శి సి హెచ్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ కు రాతపూర్వకంగా ఇచ్చిన విధంగా మార్చి 31వ తేదీ లోపల ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, అనంతపురం జిల్లాలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుల సమస్య ను పరిష్కరించి బదిలీల లో కొరుకున్న స్థానానికి పంపాలని మరియు అప్ గ్రేడ్ అయిన పాఠశాలలకు పిడి ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజేంద్రప్రసాద్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణస్వామి, అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి ప్రధాన కార్యదర్శి ఎర్రి స్వామి సత్యసాయి జిల్లా అధ్యక్షులు అమరా చంద్రబాబు ,ప్రధాన కార్యదర్శి సురేష్ బాబు, సీనియర్ నాయకులు భాస్కరయ్య ,జిల్లా ఉపాధ్యక్షులు గోపీచంద్, హర్షవర్ధన్, జిల్లా కార్యదర్శి పిఎస్‌పి నాయుడు ,రమేష్, ఉమామహేశ్వర్, జిల్లా మహిళా కన్వీనర్ సృజనారాణి, ఉపాధ్యాయులు ఆదిశేషు, వేణుగోపాల్, నరసింహారెడ్డి, నాగప్ప, జైపాల్ రెడ్డి, రమేష్, శ్రీనివాసులు ,మోహన్ నాగభూషణ ,ఆదిమూర్తి, ప్రభాకర్, రామ్మూర్తి, రవి, గిరి ,తిమ్మప్ప,పాల్గొన్నారు.






## రిపోర్టర్ కుటుంబాన్ని పరామర్శించిన లేపాక్షి ఆలయ చైర్మన్

హిందూపురం మేజర్ న్యూస్: ఇటీవల అనారోగ్యంతో మరణించిన హిందూపురం ఈటీవీ రిపోర్టర్ సిద్దయ్య (సిద్దు )కుటుంబాన్ని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ సోమవారం నాడు పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సిద్దు కుటుంబానికి ధైర్యం చెప్పి రూ.50,000/- చెక్ రూపంలో ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో హిందూపూర్ ప్రెస్ క్లబ్ అసోసియేషన్ రిపోర్టర్లు,శ్రీకరపురం జయచంద్ర,రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ రెడ్డి, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానమును అలవాటు చేసుకోవాలి..

**- అది మరొకరికి ప్రాణదానమవుతుంది**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ రక్త దానమును ఇచ్చే అలవాటు చేసుకోవాలని, ఆ అలవాటు వలన మరొకరికి ప్రాణదానమవుతుందని లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీదారులు గోవిందు చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా సద్గురు బంబం బాబా వారు సద్గురు అన్నదానంద స్వాముల వారి ఆరాధన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని సీఎన్బి గార్డెన్స్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో మా హెచ్పి గ్యాస్ సిబ్బంది 20 మంది రక్తదానమును ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఇటువంటి అవకాశం రావడం పట్ల గోవింద చౌదరి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. హెచ్.పీ గ్యాస్ సిబ్బంది మాట్లాడుతూ ఇటువంటి రక్తదానం చేసే అవకాశాన్ని మా ఏజెన్సీదారులు గోవింద చౌదరికి, భంభం బాబా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్సీ విద్యార్థి నాయకుడిపై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం నగరంలోని ఆదివారం ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ మైదానంలో ఎస్సీ విద్యార్థి నాయకుడైన వేమన్నను నగరంలోకి రాకుండా అడ్డగిస్తూ నువ్వు ఇక్కడికి రాకూడదంటూ యూనివర్సిటీలోనే ఉండాలని కులం పేరుతో దూషిస్తూ కొట్టుకుంటూ తీవ్రంగా గాయపరిచారు. ఈ దాడిలో గాయపడిన విద్యార్థి నాయకుడు ఆసుపత్రికి వెళ్ళగా అక్కడ కూడా దాడి చేయడానికి ప్రయత్నించారు. ప్రస్తుతం బాధితుడు సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విద్యార్థి నాయకుడి పై దాడి చేసిన వారిపైన వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కమిటీ సభ్యులు ఎంఆర్పీఎస్ నాయకులు కోరారు. బాధితుని పరామర్శించడానికి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కెపి నారాయణస్వామి,చిన్న పెద్దన్న, ఓబులేసు, సత్యమయ్య, మురళి, ముచ్చుకోటి శివయ్య, వెంకటాపురం హనుమంతు, ఎస్కే యూనివర్సిటీ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



## హోలీ పండుగ వేడుకల్లో రఘువీరా కుటుంబ సభ్యులు

మడకశిర మేజర్ న్యూస్ : ప్రకృతి పర్యావరణ సహజ సిద్ధ మార్పులో భాగంగా వసంత రుతువు అడుగిడిన తరుణంలో సాంప్రదాయ కంగా వచ్చే ఆనంద హేళి హోలిని సి డబ్ల్యు సి సభ్యులు డాక్టర్ రఘువీరా కుటుంబ సభ్యులతో కూడి సంబరాల జరుపుకున్నారు. హోలీ పండుగను పురస్కరించుకొని గ్రీన్ సిటీగా ఖ్యాతిగ దించిన కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరు నగర కేంద్రంలో కుటుంబ సభ్యులతో కూడి సాంప్రదాయ రంగుల నీళ్లతో కేరింతల కొడుకు,కోడలు, కుమార్తె,మనమళ్ళు, మనవరాళ్ళతో కలిసి సహజ సిద్ధ రంగుల నీళ్ళు చల్లుకుంటూ రఘువీరా కుటుంబ సభ్యులతో కూడి స్వయంగా నృత్యం చేస్తూ ఉత్తేజ పరుస్తూ ప్రజలందరు సుఖ శాంతులతో తులనాడాలని ఆశిస్తూ సంబరాలు జరుపుకున్నారు.



# కొండూరు నుండి టిడిపి ఎన్నికల ప్రచారం మొదలు

**– ప్రచారానికి భారీగా తరలివచ్చిన టిడిపి శ్రేణులు, జనసేన నాయకులు..**

**లేపాక్షి మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం,బిజెపి,జనసేన ఎన్డీఏ కూటమిగా హిందూపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా తెలుగుదేశం నాయకులు నందమూరి బాలకృష్ణ పేరును ఖరారు చేశారు. అయితే సార్వత్రిక ఎన్నికలు సమీపించడంతో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సోమవారం ప్రచారం మొ దలు చేయాలని దిశా నిర్దేశాలను ఆదేశించారు. ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో సోమవారం కొండూరు నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభించడం జరిగింది. కొండూరులో వెలసిన శివాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, జనసేన నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాసరావు, నియోజక వర్గ నాయకులు నాగరాజు ల నేతృత్వంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ క్యాలెండర్ తో పాటు నారా చంద్రబాబు నాయు డు అమలు చేస్తున్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటా పంచిపెట్టారు. హిందూపురం



అసెంబ్లీ నియోజకవర్గంలో నందమూరి బాలకృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపిద్దామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సిరివరం కృష్ణప్ప, ఆనంద్ కుమార్, రామాంజనమ్మ, కొండూరు సర్పంచ్ సిద్దార్థ, నాగలింగారెడ్డి, మారుతి ప్రసాద్, చంద్రశేఖర్ గౌడ్,శ్రీరామప్ప,నరసింహమూర్తి ,టీఎన్ఎస్ఎఫ్ అభి,ఆవుల రెడ్డి,ఎన్నికె మూర్తి, జనసేన పార్టీ నాయకులు బాలాజీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.